

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

హాజరుకానున్న ఎంఎల్ఎ 'కురుగొండ్ల'



ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాశక్తి -సైదాపురం : నేడు సైదాపురం మండల కేంద్రంలో ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రామ్మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అర్జీదారులు వినతిపత్రంతోపాటు ఆధార్ పత్రం జతపరిచ్చి ఇవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'సూపర్' సిక్స్ అందించాం..!

-జిల్లా ప్రజల కలలు నెరవేర్చాం..
-గ్రామాల్లోనూ అన్న క్యాంటీన్లు
-మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

2025లో రాష్ట్రంలో సూపర్ సిక్స్ పాలన అందించామని, ఈ ఏడాది అదే పాలన కొనసాగిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసి, మంచి సేవలందిం చామన్నారు. కొంతమంది సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఎవరెన్ని కుట్రలు, అసత్య ప్రచారాలు చేసినా ప్రభుత్వాన్ని ఏమి చేయలేరు.. .అభివద్ధిని అడ్డుకోలేరని అన్నారు. ప్రజల అభీష్టం మేరకే జిల్లాల పునర్ విభజన ప్రక్రియ చేపట్టామని, నెల్లూరు జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలు నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తున్నామన్నారు. గూడూరులోని మూడు మండలాలు నెల్లూరులోకి వచ్చాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించి సూపర్ హిట్ కొట్టామన్నారు. తమ ప్రభుత్వ పాలనలో మీడియా ఎంతో కీలకంగా పనిచేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేస్తూ అభివ ద్ధిలో భాగస్వామ్యం అయిందని చెప్పారు. ఏడాది చివరి రోజు కూడా ప్రజలకు మెరుగైన సేవలందించామని, కొందరు నేతలు, అధినా యకులు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కొత్త సంవత్సరంలోనూ ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.వెయ్యి కోట్లకు పైగా,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం2 పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫింఛన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి ఇప్పట వరకు 4 కోట్ల మందికి భోజనాలు అందించామని, త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.మెగా డిఎస్‌సి ద్వారా ఒకే రోజు 15,941 ఉద్యోగాలు, పోలీస్ శాఖలో 5,747 ఖాళీల భర్తీ చేశామని తెలిపారు. గత వైసిపి పాలనలో మిగిలిపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3,000 కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టామని వివరించారు. 492 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివ ద్ధి చేస్తామని అన్నారు. జిల్లాలో రేపటి నుంచి రెవెన్యూ సదస్సుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, రెవెన్యూ సదస్సులను ప్రారంభించి ప్రభుత్వ రాజ్యముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందించనున్నట్లు చెప్పారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

సిపిఎం జిల్లా కార్యాలయంలో

న్యూ ఇయర్ వేడుకలు

సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని డాక్టరు రామ చంద్రారెడ్డి భవన్‌లో నూతన సంవత్సరం 2026 వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిపిఎం శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో కూటమి ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇఫ్కో సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చట్టవిరుద్ధంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రద్దు చేసి తిరిగి ప్రజాభిప్రాయం న్యాయబద్ధంగా సేకరించి ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధి అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రజారంజక పాలన సాగించాలని కోరారు. అనంతరం కేక్ కట్‌చేశారు. అభినందనలు తెలియ జేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు పి.సూర్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కోలాహలం..!

అధికారులు, నేతలకు శుభాకాంక్షల వెల్లువ - దేవాలయాలు కిటకిట



మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సరం 2026కు జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం అర్ధరాత్రి నుంచే పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాలోని మంత్రులు, ముఖ్యనేతలు, అధికారులకు ప్రజల నుంచి శు కాంక్షల కార్యక్రమాలు వెల్లువలా సాగాయి. సంతపేటలోని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నివాసం అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కోలా హాలంగా మారింది. పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు, పోలీసు అధి కారులు ఆయన్ను కలిశారు. మెడికల్ కాలేజ్‌లోని మంత్రి పి. నారాయణ నివాసం అధికారులు, రాజకీయ నేతలతో కిటకిలలాడింది. మున్సిపల్ అధికారులు ఆయన్ను కలిశారు.కలెక్టర్ హిమాన్షు శుక్లాను బంగ్లాలో జిల్లా అధికారులు కలుసుకున్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా అధికారులు, కలిశారు. ఎస్‌పి బంగ్లాలో అజిత వేజండ్లను జిల్లాలోని అందరూ డిఎస్‌పిలు, సిఐ, ఎస్‌ఐలు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు , సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గాంధీనగర్‌లోని ఆయన కార్యాలయంలో వేడుకలు జరుప ుకున్నారు. జిల్లా అధికారులతోపాటు, నియో జకర్గం నుంచి వచ్చిన అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి బీద రవిచంద్ర మాగుంట లేవుట్‌లోని తన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు జరు పుకున్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల తోపాటు అధికారుల ఆయన్ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ ఓబులేసు నందన్‌తోపాటు ఇతర అధికారులు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఉదయం నుంచి జిల్లా వ్యాపి తంగానూ, నగరంలోని దేవాలయాలు జనంతో కిక్కిరిశాయి.

ప్రజాశక్తి -నెల్లూరు : అనాథ, వ ద్ధాశ్రమ కేంద్రాల ను నిర్వహిస్తున్న జనహిత – వాత్సల్య సంస్థ నిర్వాహ కులకు కలెక్టర్ అభినందించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆయన ఆశ్రమాల్లోని చిన్నారులకు నిఘంటువులు, నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. జనహిత– వాత్సల్య అనాధాశ్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.సాంబశివరావు పాల్గొన్నారు. జిల్లా విద్యుత్ శాఖ సూప రింటెండింగ్ ఇంజనీర్ కె రాఘ వేంద్రం,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జిల్లా ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా , పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారా యణ రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రూరల్ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి నారాయణ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్రను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గూడూరు ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్

సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

సైదాపురంలో..

నారాయణలో వైద్య విద్యా సంస్థలలో : నారాయణ వైద్య విద్యాసంస్థలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. గురువారం నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరైన నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ , చైర్మన్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టరు పి.నారాయణ హాజరైయ్యారు. ముందుగా కేక్ కట్ చేసిన మంత్రి ఉద్యోగులకు కొత్త సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ వైద్య విద్యా సంస్థలు 1999లో ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు సాధించిన పురోగతి గురించి వివరించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలలో పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నందునే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి, నారాయణ వైద్య విద్యా సంస్థల కో–ఆర్డినేటర్ డాక్టరు బిజురవీంద్రన్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా నారాయణ మెడికల్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టరు డి.ఎమ్. కార్తీక్ వ్యవహరించారు. నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు విశ్వకుమార్, నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ప్రభావతి , అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. హరీష్ , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరువనజకుమారి, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు శ్రీకర్, ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని నరకూరు సెంటర్‌లోని కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక (సిఐటియు) కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆటో యూ నియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకు న్నారు. జిల్లా ఆటో కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడారు. మండలంలో కార్మికులు, కర్షకులు, ప్రజలు రై తులు సుఖ సంతోషాలతో 2026 నూతన సంవత్సరం వారి జీవితాల్లో వెలుగు నింపి ఆశించిన స్థాయిలో వాళ్ళ జీవితాలు మెరుగుపడాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఆటో కార్మికులకు సిఐటియు కార్మికులకు రాజా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. జనవరి 4న విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కా ర్యదర్శి ఆరణి గోపి, అధ్యక్షులు నాశిన పరశురామ య్య, ట్రెజరర్ శివ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్య క్ష కార్యదర్శులు అన్నం పుట్టయ్య, వెంకట శేషయ్య, ఆ టో యూనియన్ కమిటీ సభ్యులు వెంకట శేషయ్య, మనోహర్, భాస్కర్, రఘు, దయాకర్, మరియు భూపోరట నాయకులు ప్రభావతమ్మ, చిన్న అబ్బయ్య, రైతు సం ఘం మండల కార్యదర్శి చింతా రామసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి -సైదాపురం : వైసిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని మండల వైసిపి నాయకులు న్యూఇయర్‌ను పురస్కరించుకుని కలిశారు. మండల వైసిపి అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, గుంటమడుగు శ్రీనివాసరాజు తదితర నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నరుకూరులో నూతన సంవత్సర వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆటో కార్మిక సంఘం నాయకులు ఎం రాజా

ఆశ్రమంలో చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

మంత్రి నారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ నందన్

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజాశక్తి క్యాలెండర్‌ను రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధిశాఖా మాత్యులు పొంగూరు నారాయణ గురువారం ఆవిష్కరించారు.ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్‌ను జిల్లా జడ్జి గోకవరపు శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రచురించిన క్యాలెండర్ ఆకర్షణీయంగా ఉందనిమంత్రి నారాయణ కితాబిచ్చారు. అదేవిధంగా కోర్టు సంబంధిత సమాచారంతో ప్రజాశక్తి క్యాలెండర్ ఉపయోగకరంగా తీసుకొచ్చినందుకు ప్రజాశక్తి సిబ్బందికి జిల్లా జడ్జి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా మేనేజర్ కె.కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌ఛార్జి యు.వి.రమణయ్య, ప్రజాశక్తి సిబ్బంది కత్తిబాబు, దాసరి మహేష్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 103/2014

Between

తన్నీరు తిరుమల కుమారి మరియు ఇతరులు .... వాదులు

మరియు

తన్నీరు పున్నమ్మ మరియు ఇతరులు ...ప్రతివాదులు

To

D7) ఉప్పు మోహన్ తండ్రి రామయ్య@ రమణయ్య

D8) తన్నీరు రమాదేవి, భర్త వెంకటరమణ , నివాసము ముసునూరు గ్రామం, అట్టల ఫ్యాక్టరీ దగ్గర, అంకమ్మ దేవాలయం దగ్గర, కావలి మండలం, నెల్లూరు జిల్లా

పైదావాలో వాదులు మీపై బాగా పంపిణీ కొరకు మీపై దావా వేసి యున్నారు దావాలో మీరు 7వ మరియు 8వ ప్రతివాదులు అయియున్నారు దావా నోటీసులు మీకు ఎన్ని సార్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపర్ ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు కావున మీరు తేదీ20-01-2026న ఉదయం గం10.30 నిమిషాలకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనగలరు లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
నాగిశెట్ట్ మోహన్‌దాస్
మామిడాల మనోహర్
అడ్వకేట్స్,ఒంగోలు

'రాగూర్' స్కూల్లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

రాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సంక్రాంతి రంగవల్లుల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. 101 మంది విద్యార్థులు రంగవల్లుల పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారిణి జ్యోతి ద్వారా బహుమతి ప్రదానం జరిగింది. సీనియర్స్ విభాగంలో సీహెచ్ హారిక మొదటి స్థానం, పి.వి.త్రావ్య ద్వితీయ స్థానం, ముస్లిం మైనార్టీ విభాగం నుంచి ఎస్‌డి సబీహ బహుమతి పొందారు. ఎస్.లక్ష్మి నందిత ప్రథమ స్థానం ఎ.కె అమృతాశ్రీ ప్రసాద్ ద్వితీయ స్థానం డి చాందిని తృతీయ స్థానం, అదేవిధంగా ముస్లిం మైనారిటీ విభాగం నుంచి ఎస్కె అఫీరా బహుమతులను గెలుచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది దొరస్వామి రెడ్డి, రమణా రెడ్డి పాల్గొన్నారు.

చెన్నయ్ సూపర్ లగ్జరీ బస్ సర్వీసును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజల సౌకర్యార్థం కోసం ఉదయగిరి నుండి చెన్నైకు సూపర్ లగ్జరీ బస్సును శుక్రవారం నుండి ప్రారంభిస్తారని డిపో మేనేజర్ రమేష్ కుమార్ తెలిపారు. ఈ బస్సు సర్వీసు ఏర్పాటుపై ఈ ప్రాంత ప్రజలందరూ స్వాగతిస్తున్నారని జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బాలగురవయ్య హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయగిరి నుండి చెన్నైకు వెళ్లాలంటే మహిళలు వృద్ధులు పిల్లలు చాలా కష్టాలు పడుతూ బస్సులో ప్రయాణం చేస్తున్నారని ఇప్పుడు అందరూ సౌకర్యవంతంగా సెమీ లగ్జరీ బస్సులో ప్రయాణించవచ్చన్నారు. అదేవిధంగా నెల్లూరు నుండి ఉదయగిరికి రావడానికి రాత్రి 7గంటల 30 నిమిషాలకు ఉన్న బస్సును 8 గంటల 30నిమిషాలకు మార్చాలనిమిదని డిపో మేనేజర్‌ను విజ్ఞప్తి చేశామన్నారు. అనంతరం డిపో మేనేజర్‌కు ఈ ప్రాంత ప్రజల తరపున అభినందనలు తెలియజేశారు.

ట్రాఫిక్‌మయంగా మారిన ఎఎస్‌పేట మెయిన్ బజార్

ఎఎస్‌పేటలో ట్రాఫిక్ సమస్య

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్ దొరసానమ్మ వెలసియున్న అనుమసముద్రంపేట మండలంలోని ఎఎస్‌పేటలో నిత్యం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో ఎదురెదురుగా రెండు వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, ఆ సమయంలో రోడ్లపై వెళుతున్న పాదచారులు సైతం నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా డబుల్ రోడ్డుగా ఉన్న ఈ ప్రదేశంలో రోడ్లకు సమాంతరంగా కాకుండా, ఎత్తుగా సైడ్ కాలువను అక్కడ ఉన్నటువంటి దుకాణాదారులు గృహ యజమానులు వేయడం వల్ల, అక్కడ నడవాలంటే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా రోడ్లపైకి వాహనాలను ఇస్తానురాజ్యంగా నిలిపివేయడం ఓ పెద్ద సమస్యలా మారుతుంది. కావున ఈ సమస్యను ఉన్నతాధికారులు, మండల అధికారులు గమనించి సమస్యను పరిష్కరించాలని, ఏ సమయంలో ఏమి జరుగుతుందోనని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐటిడిఎ ప్రాజెక్ట్‌కు ఐఎఎస్ అధికారిని నియమించాలి

ప్రజాశక్తి-కావలి

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (యానాది) ప్రాజెక్టు అధికారిగా యువ ఐఎఎస్ అధికారిని నియమించి, గిరిజనులను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడపకు సంబంధించిన ఐటిడిఎ ప్రాజెక్టును నెల్లూరులో 2002లో కొత్తగా ఏర్పాటు చేశారు. నిరుపేదలైన గిరిజనులను అన్నివిధాల అభివృద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించి యువ ఐఎఎస్ అధికారిని నియమించడం ద్వారా గిరిజనులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. అలాగే అభివృద్ధి చెందుతారని తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ మూడు నెలలకు ఒకసారి ఈ ప్రాజెక్టుపై రివ్యూ నిర్వహించి అన్ని శాఖల అధికారుల ద్వారా గిరిజన కాలనీలకు సందర్శించి వారికి కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వారిని అన్ని విధాల అభివృద్ధి చేయాలని మాల కొండారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా అధికార యంత్రాంగాన్ని ప్రజాప్రతిధులను కోరుతున్నారు. గిరిజనుల కంటి వెలుగు వెన్నెల కంటే రాఘవయ్య, జిల్లా కలెక్టర్‌గా పనిచేసి రాష్ట్రస్థాయిలో పీడిత ప్రజల పక్షపాతిగా పనిచేసిన ఎస్ఆర్. శంకరన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఈ ఐటిడిఎ ప్రాజెక్టును అన్ని విధాల అభివృద్ధి చేసి గిరిజనులను సాంఘికంగా ఆర్థికంగా ఎదగడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.

నిరుపయోగంగా మారిన నగర ఖాన్ భవనం

నిరుపయోగంగా నగరఖాన్ భవనం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసి ఉన్న అనుమసముద్రంపేట మండల పరిధిలోని ఎఎస్‌పేటకు సందర్శనార్థం అడుగుపెట్టిన వెంటనే ముందుగా మనకు దర్శనం ఇచ్చేది నిరుపయోగంగా మారిన నగర ఖాన్ ప్రదేశం. ఈ ప్రదేశం ఇదివరకు కాలంలో మరుగున పడిపోయి, చెత్తాచెదారంతో నిండిపోయి, మందుబాబులకు అడ్డాగా, అసాంఘిక కార్యక్రమాలకు సైతం ఉపయోగపడే విధంగా దుర్వినియోగమై పరిస్థితి నెలకొని ఉంది. గతంలో ఈ ప్రదేశంలో దర్గాలో సేవలందిస్తున్న నాయబ్ రసూల్, అమ్మవారి, గ్రామస్తులు ఉదయం, సాయంత్రం అక్కడ మిద్దె పైన, సన్నాయి డప్పుల శబ్దాలతో స్వామియ వారిని, నిద్ర లేపే ఆనవాయితీ, ఇదివరకు కాలంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని సైతం తొలగించినందున అది ఉద్దేశ్యం భద్రత కొరకు లేకుండా చేయడం జరిగినది. కావున ఈ విషయాన్ని నూతనంగా పదవులు చేపట్టినటువంటి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్, ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సైతం ఈ నగరా ఖాన్, ప్రదేశం పట్ల కొంచెం శ్రద్ధ వహించాలని, స్వామి వారి భక్తులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు.

పలుచోట్ల న్యూఇయర్ వేడుకలు

చెంచలబాబును సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఉదయగిరి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ నివాసంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ప్రతి కుటుంబంలో ఈ నూతన సంవత్సర వేడుకలు మరింత ఆనంతం నింపాలని ఈ దిశగా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. 2026 సంవత్సరం ప్రతి ఒక్క కుటుంబాన్ని మరింత ఆనందంలో నింపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడిని మంత్రి నారా లోకేష్ బాబు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ప్రతినిత్యం ప్రజల కోసం పాటుపడుతూ వారికోసం ఈ ప్రాంత ప్రజల తరపున వారికి అభినందనలు తెలిపి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో చెంచలబాబును పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆయనకు పండ్లు సీట్లను అందజేసి శాలువాలు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముంగిట ముత్యాల ముగ్గులు ఏర్పాటు చేసి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12గంటలు నుండి యువతి యువకులు కేక్ లుకటింగ్ చేసి వేడుకలను జరుపుకున్నారు. దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఒక్కరూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని తరుణవాయి గ్రామంలో టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజాదరణ పొందాయని, రాష్ట్రవ్యాప్తంగా సూపర్ హిట్ అయ్యాయన్నారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి నాయకత్వంలో ఆత్మకూరు నియోజకవర్గం సమగ్రమైన అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పార్టీ బలపడేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని స్థానాలు టిడిపి ఖాతాలోకి తెచ్చే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంగం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, సొసైటీ డైరె క్టర్ పిట్టు పట్టాభిరామిరెడ్డి, టిడిపి నాయ కులు భీమేశ్వర రెడ్డి, రమణయ్య నాయుడు, గునుపూడి గిరి, శ్రీహరి నాయుడు, ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్ వేడుకల్లో పుట్టా సుబ్రహ్మణ్యం

పుట్టా ఆధ్వర్యంలో నూతన ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మాజీ జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు దంపతుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ఆయన నివాసంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు శాలువాలు, పూలమాలలతో పుట్టా దంపతులను సన్మానించారు. అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు, స్వీట్‌లను అందజేశారు. వేమిరెడ్డి దంపతులకు పట్టణంలోని, మండలంలోని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తల్లిదండ్రుల వద్దకు చేరిన చిన్నారి

- కృషి చేసిన ఎస్ఐ జంపాని కుమార్‌కు ప్రశంసలు

ప్రజాశక్తి-దగదర్తి

తప్పు పోయిన అనోష్ అనే చిన్నారి తల్లిదండ్రుల వద్దకు చేరాడు. ఈ చేర్చడంలో కృషి చేసిన ఎస్ఐ జంపాని కుమార్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు. అనంతరం ఎస్ఐ జంపాని కుమార్ వివరాలను వెల్లడించారు. కొత్త సంవత్సరం కావడంతో ప్రకాశం జిల్లా, పామూరు టౌన్‌కు చెందిన నల్లగట్ల సుబ్బారాయుడు తన మూడు సంవత్సరాల కొడుకు అనోస్‌తో, సుబ్బారాయుడు దగదర్తి గ్రామంలోని ఇమ్మాయేల్ చర్చిలో ప్రార్థన చేసుకొంటూ ఉండగా తన మూడు సంవత్సరాలకు కుమారుడు అనోస్ మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో చర్చి నుంచి బయటికి వచ్చి నడుచుకుంటూ సున్నబట్టి అడవిలోకి ఏడ్చుకుంటూ కరెంట్ ఆఫీస్ దాటుకొని దగదర్తి అడివిలోనికి వెళుతూ ఉండగా, అంతట దగదర్తి మిక్స్‌డ్ కాలనీకి చెందిన గ్రామస్తురాలు విజయనిర్మల చూసి దగదర్తి పోలీస్ స్టేషన్‌లో సదరు బాబును అప్పగించగా, అంతట ఎఎస్ఐ జంపాని కుమార్ తన సిబ్బందితో కలిసి దగదర్తి గ్రామంలో సదరు అనోస్‌ను తీసుకొని విచారించుకుంటూ వెళుతూ ఉండగా సదరు తప్పిపోయిన పిల్లవాడి తండ్రి ఇమ్మానియేల్ చర్చి వద్ద తన కుమారుని చూసి గుర్తించినాడు. అంతట సదరు తప్పిపోయిన అబ్బాయిని అబ్బాయి తండ్రి అయిన సుబ్బారాయుడికి ఎస్ఐ అప్పగించినారు.

తండ్రి వద్దకు చిన్నారిని చేర్చుతున్న ఎస్ఐ జంపానికుమార్

డాక్టర్ వెంకారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

పేద ప్రజల వైద్యుడు డాక్టర్ వెంకారెడ్డి జన్మదిన 83వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర, జన్మదిన వేడుకలు ఒకేసారి రావడంతో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్న శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జయప్రతాప్ రెడ్డి, నవీద్, అమ్మఫౌండేషన్ ఛైర్మన్ నున్నా మురళి లతోచిన్ని వరప్రసాద్.(బి.సి.భవన్) తదిరులు పాల్గొన్నారు.

డాక్టర్ వెంకారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

జెండా ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

సిపిఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మొగళ్ళపాలెం గ్రామంలో "సిపిఐ" సీనియర్ నాయకులు, పముజుల దశరథరామయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామాలలో సిపిఐ జెండా ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా, ఈ (2026)నూతన సంవత్సరం రోజున, మొగుళ్ళపాలెం గ్రామంలో ఎర్రజెండా ఆవిష్కరణకు కృషి చేసిన మొగుళ్ళపాలెం గ్రామ శాఖకు విప్లవాభివందనాలు తెలియజేశారు. అదేవిధంగా (2026 జనవరి 18 ఖమ్మంలో సిపిఐ శతజయంతి ఉత్సవాలలో) జరిగే ప్రజాప్రదర్శన, బహిరంగ సభకు నెల్లూరు రూరల్ నుంచి అత్యధిక సంఖ్యలో జన సమీకరణకు శాఖ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. పముజుల దశరథ రామయ్య మాట్లాడుతూ ఈ గ్రామంలో కీలుకుప్ప దశరథ రామయ్య, బిరుదోలు చిన్న పెంచలయ్య, కీలుకుప్ప వెంకయ్య, బిరుదోలు చిన్న పెంచలయ్య, ఏసుపోగు నాగయ్య తదితర నాయకులు ప్రస్తుతం లేకపోయినా ప్రజల కోసం ఎర్రజెండా పట్టుకొని వాళు పోరాడిన పటిమ చాలా గొప్పది అని కొనియాడారు. సిపిఐ నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి అంకయ్య మాట్లాడుతూ ముందు ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు ఉన్నాయి గనుక ఇంటింటికి తిరిగి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శాఖ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యకు పరిష్కార మార్గంలో ఎప్పుడూ ముందుండి పోరాడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి ఆదినారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పముజుల హరి, ఎపి కౌలు రైతులసంఘం జిల్లా కార్యదర్శి, కీలుకుప్ప రాజగోపాల్, సౌత్‌మోపూర్ గ్రామ ఉపసర్పంచి నరసయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, దండు శేషయ్య, వెంకటరమణయ్య, పెంచలయ్య, మస్తానయ్య, పోలయ్య, చిన్న పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

చిన్నతనం నుండే పిల్లలు ఎదుటివారిపై ప్రేమ కలిగి ఉండాలని హెూరే బు ప్రార్థన మందిరం చర్చ్ పాస్టర్ రెవరెండ్ డానియల్ బాబు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ గ్రామంలో ఉన్న హెూరేబు ప్రార్థన మందిరంలో గురువారం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి పిల్లలకు బైబిల్ వాక్యాలపై పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు హెూరేబు చర్చి పాస్టర్ అమ్మ సంతోషమ్మ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంఘ కాపరుల నాగేశ్వరరావు, ఇమ్మానుయేలు, రవీంద్రబాబు, జకరయ్య, రమేష్, ప్రభాకర్, జాన్, శ్రీకాంత్, కమల్, దీన్ని, సిస్టర్స్ చిట్టెమ్మ, జానకమ్మ, ప్రశాంతి, బ్యూలా, హెబ్సిబా, స్విస్ మేరీ, బొమ్ములు, ప్రభావతి, రాహేలు, సంఘ కాపరులు, పిల్లలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

టూరిజం భవనం ప్రారంభం

ప్రజాశక్తి -ఉదయగిరి

ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన భవనంను మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం టూరిజం అభివృద్ధిలో భాగంగా టూరిజం అభివృద్ధి శాఖ ఈ భవనాన్ని నిర్మించిందని అయితే భవనాన్ని పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ చొరవతో టూరిజం అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని భవనం తిరిగి నాతో ప్రారంభించడం సంతోషగా ఉందన్నారు. నియోజకవర్గం కేంద్రంగా ఉదయగిరి చరిత్ర గల ప్రాంతంలో బయట ప్రాంతాల నుంచి వచ్చే అతిథులకు పర్యాటకులకు వసతి సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ భవన ప్రారంభోత్సవంతో బయట ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆ లోటు తీరిందనే తీరిపోయిందన్నారు. భవిష్యత్తులో ఉదయగిరి ట్యాంక్ బండ్ అభివృద్ధి జరిగితే అక్కడ బోటింగ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారన్నారు. విలాసవంతంగా సౌకర్యవంతంగా అసంపూర్తిగా ఉన్న భవనమును రెస్టారెంట్ సౌకర్యో అందరికీ అందుబాటులోకి రావడంతో స్థానికులతో పాటు పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తారని ఆ ప్రాంత అభివృద్ధి ఈ భవనంతోనే నాంది ప్రారంభమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టూరిజం భవనం ప్రారంభిస్తున్న మాజీఎంఎల్‌ఎ మేకపాటి

పి.జి. కాలేజీలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - కావలి

విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ కావలిలో గురువారం వి ఎస్ యు కావలి జోన్ క్రికెట్ ఫైనల్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు, జవహర్ భారతి ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడు, వన్ టౌన్ ఎస్ఐ జమాల్ వల్లి, టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ, క్రీడాకారుల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసి పరిచయం చేసుకున్నారు. ప్రిన్సిపల్ టాస్ వేయగ జవహర్ భారతి కాలేజీ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓర్లకి 125/7పరుగులు చేశారు అనంతరం బ్యాటింగ్ దిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ కావలి వారు 14 ఓవర్స్‌లో 128/7 పరుగులు చేసి 3 వికెట్ల తేడాతో విక్రమ సింహపూరి కళాశాల కావలి జట్టు కావలి క్రికెట్ జోన్ ఛాంపియన్‌గా నిలిచారు. టోర్నమెంట్లు విజయం సాధించిన క్రీడాకారులు అందరికీ బహుమతి ప్రదానం చేశారు.

బహుమతి అందుకున్న విజేత జట్టు

సమన్వయంతో గెలుపు దిశగా పనిచేస్తాం..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గెలుపు కోసం మండలంలోని కూటమి నాయకుల అందరితో కలిసి పనిచేస్తానని మాజీ పెన్నా డెల్టా ఛైర్మెన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేబాల గ్రామంలో ఆయన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి పనిచేసి గెలుపు ఆమెకు కానుకగా ఇస్తామని ఆయన వెల్లడించారు. ఎటువంటి విభేదాలు లేకుండా వేమిరెడ్డి దంపతుల ఆదేశాలతో కలిసి కూటమినాయకులందరూ పని చేయాలన్నారు. అనంతరం వేమిరెడ్డి దంపతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డిని గజమాలతో సత్కరించి 70కేజీల కేకును కట్ చేసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైజిఆర్ అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎర్రంరెడ్డికి కేక్ తినిపిస్తున్న నాయకులు

టిడిపి అరాచకాలను ఎదుర్కొంటాం..

ప్రజాశక్తి-ముత్తుకూరు

టిడిపి ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొంటామని వైసిపి నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది. గురువారం ఆ పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన తాళ్లపూడి కేంద్రంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి ఆయన కేకు కటింగ్ చేశారు. ఈ సందరేగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ జెడ్పిటిసి శివప్రసాద్ మాట్లాడారు. వైసిపి కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ పాలకవర్గం, సర్పంచులు, అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న అళహరి సుధాకర్

దాడికి గురైన వారికి పరామర్శ

ప్రజాశక్తి - కావలి

డిసెంబర్ 31వ తేదీ రాత్రి కావలి రూరల్ మండలం, రామచంద్రాపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన వారు దాడిచేసారని, తెలిసి గాయపడిన రాంబాబు, రమేష్, బుజ్జయ్య, మహిళలను కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని నాయకులతో కలిసి జనసేన పార్టీ నియోజకవర్గ అళహరి సుధాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా అయన కావలి రూరల్ సి.ఐ.తో మాట్లాడి దానిపై విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి రౌడీయిజం జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పొబ్బా సాయి, మస్తాన్, శ్రీను, డాక్టర్ రవి, కోడింగారి శ్రీను, మునిస్వామి, వెంకయ్య, వెంకీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్ కళాశాలకు కీలక గుర్తింపు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు విజయవాడలో డిసెంబర్ 30న నిర్వహించిన బ్రిడ్జ్-25, కాన్‌క్లేవ్ కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌ఫోసిస్ ఫౌండేషన్, ఫినిషింగ్ స్కూల్ ఫర్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం కింద ఐసిటి అకాడమీ సహకారంతో, కళాశాలను యువ సాధికారత కేంద్రంగా గుర్తించారని తెలిపారు. ఈ గుర్తింపుతో కళాశాలలో విద్యార్థులకు పైథాన్ వెబ్ డెవలపర్ శిక్షణను అందించనున్నారు. ఇది విద్యార్థుల ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషించనుంది. ఈ ఘనత సాధించడంలో డాక్టర్ బి.సత్య నారాయణ రెడ్డి, ఐక్యూఎసి, ఐఎఎసి కోఆర్డినేటర్, ఐసిటి అకాడమీ స్పోక్‌గా కీలకపాత్ర పోషించారు. ఈ గుర్తింపు ద్వారా పరిశ్రమ - విద్యా సంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం, నైపుణ్యాధారిత విద్యను ప్రోత్సహించడం, విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయడం వంటి లక్ష్యాలను కళాశాల మరింత బలంగా ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఇన్‌ఫోసిస్ ఫౌండేషన్, ఐసిటి అకాడమీలకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపామన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కాకర్లపాడులో గ్రామసభ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని జమ్మవరం గ్రామపంచాయతీ మజారా గ్రామమైన కాకర్లపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్న గ్రామసభపై ఆ గ్రామ ప్రజలకు అవగాహన సమావేశం, అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్, డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ అజీజ్, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

పదవులకంటే.. ప్రజలే ప్రధానం..

- మైపాడు ప్రజల నమ్మకానికి ప్రతిరూపం దువ్వూరు కళ్యాణ్ రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నాయకత్వం అంటే పదవులు కాదు.. ప్రచారం కాదు.. ప్రజల అవసరాల సమయంలో ముందుండి నిలబడడమే అసలైన నాయకత్వమని యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి తన కార్యాచరణతో నిరూపిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు మైపాడు మండల ప్రజలకు ముందుగా గుర్తుకొచ్చే వ్యక్తిగా ఆయన పేరు స్థిరపడింది. ఆసుపత్రుల వద్ద బాధలో ఉన్న కుటుంబాలకు భరోసాగా నిలుస్తూ, అవసరమైన సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటున్నారు. సముద్రంపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకారుల సమస్యలపై ఆయన చూపే చొరవ విశేషం. వారి జీవన భద్రత, ఉపాధి సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతూ పరిష్కారాల దిశగా కృషి చేస్తున్నారు. మత్స్యకారుల జీవితాల్లో నమ్మకంగా మారిన నాయకుడిగా గుర్తింపు పొందారు. రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, అన్ని వర్గాల ప్రజల్లో ఆయనకు ఆదరణ ఉంది. ప్రత్యర్థి వర్గాల్లోనూ అభిమానులు ఉండటం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకూ బలమైన సంబంధాలు కలిగిన నాయకుడిగా ఆయన పని చేస్తున్నారు. గ్రామ స్థాయి సమస్యలను పైస్థాయికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2024 ఎన్నికల సందర్భంగా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభ్యర్థుల విజయానికి తోడ్పడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

వరదలు, తుపాన్లు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల మధ్యే ఉండి సహాయక చర్యల్లో పాల్గొనడం ఆయన సహజ నాయకత్వానికి నిదర్శనం. ప్రచారానికి కాకుండా బాధ్యతతో ప్రజల పక్కన నిలబడడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. స్టేజీలపై కనిపించడంకన్నా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమే తన లక్ష్యమని చెబుతూ, గ్రామ ప్రజలే తన నిజమైన గౌరవమని ఆయన తరచూ పేర్కొంటున్నారు.

ప్రజల మనసుల్లో నిలిచిన నాయకుడిగా, యువతకు ఆదర్శంగా మారిన దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా మైపాడు మండల ప్రజలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.